


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 14 జూన్ 2025 పేజీలు 8


## జిల్లా చరిత్రలో ప్రథమంగా భారీ స్థాయిలో వరి కొనుగోలు

- జిల్లాలో 28,705 మంది రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్ళు
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** 1జిల్లా చరిత్రలో ప్రథమంగా భారీ స్థాయిలో వరి కొనుగోలు, జిల్లాలో 28,705 మంది రైతుల నుంచి ధాన్యం సేకరణ జరిగిందని రైతుల ఖాతాల్లో నిర్ణిత సమయంలో నేరుగా రూ.335 కోట్లు జమ... 232 కొనుగోలు కేంద్రాలు, 142 మిల్లులకు ధాన్యం తరలింపు, అన్నదాతకు అండగా రాష్ట్ర ప్రభుత్వం, యాసంగిలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నాగర్కర్నూల్ జిల్లా వ్యాప్తంగా రైతుల అభ్యున్నతి, సంక్షేమానికి ప్రభుత్వం చేపడు తున్న పథకాలు చేరవేయడంతో పాటు రైతుల కోసం నిరంతరం జిల్లా అధికార యంత్రాంగం బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తోందని ఈ విషయంలో

మిగతా 2లో

## నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులు

- సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యాశాఖకు అత్యధిక నిధుల కేటాయింపు
- పాఠశాలల ప్రారంభం రోజే విద్యార్థులకు దుస్తులు పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాల పంపిణీ చేస్తున్నాం
- ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులు వారిని అన్ని రంగాల్లో తీర్చిదిద్ది దేశానికి రాష్ట్రానికి సేవలు అందించే డాక్టర్లను ఇంజనీర్లను సైంటిస్టులను తయారు చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖకు అత్యధికంగా నిధులు కేటాయిస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి పేర్కొన్నారు. ప్రజల అవసరాలను సకాలంలో సమకూరుస్తున్న ప్రజాప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు రాష్ట్ర ప్రభుత్వం విద్య,క్రీడా రంగాలను బలోపేతం చేసేందుకు, గ్రామాలలో మౌళిక వసతుల కలపన పై ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు. మునుపెన్నడూ లేనివిధంగా విద్యా కమిషన్ ను ఏర్పాటు చేసి,ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్తూ పాఠశాలల పునః ప్రారంభం రోజు కన్నా ముందే పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు, నోటబుక్కులు, ఏకరూప దుస్తులు చేరిపోవడం, పాఠశాలల ప్రారంభంరోజే విద్యార్థులకు అందజేయడం ఇందుకు నిదర్శనం అన్నారు శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పెబ్బేరు, శ్రీరంగాపురం మండలాలలో పర్యటిస్తున్నారు. శ్రీరంగాపురం మండలంలోని



మిగతా 2లో

## ఆస్పత్రి ఏర్పాటుకు 4 రోజుల డెడ్ లైన్

- ఆస్పత్రి తరలింపులో కుంభకోణం, విచారణ జరపాలి
- లేకపోతే ఆందోళన ఉదృతం చేస్తాం
- 24 గంటల నిరాహార దీక్షలో బిజెపి రాష్ట్ర నేతనాగురావు నామాజీ బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** నారాయణపేట ప్రభుత్వ ఆస్పత్రిని వెంటనే యధాస్థానంలో ప్రారంభించాలని, ఆస్పత్రి తరలింపులో భారీ కుంభకోణం ఉందని వెంటనే విచారణ జరపాలని అందు కు 4 రోజుల డెడ్ లైన్ ఇస్తున్నామని లేకపోతే ఆందోళన ఉదృతం చేస్తామని బిజెపి రాష్ట్ర సీనియర్‌నేత నాగురావు నామాజీ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయనతో పాటు జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్యయాదవ్ ఆధ్వర్యంలో జిల్లా ఆస్పత్రిని తరలించడాన్నీ నిరసిస్తూ వెంటనే య ధాస్థానంలో ఆస్పత్రి ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బిజెపి నాయకులు 24 గంటల నిరాహార దీక్షను చేపట్టారు.అంతకు ముందు పళ్ల హనుమాన్ దేవాలయం నుంచి భారీ ర్యాలీగా వచ్చి సత్యనారాయణ స్వామి చౌరస్తాలో దీక్షలో కూర్చున్నారు.ఈ దీక్షను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే.రతంగ్ పాండు రెడ్డి,బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు వికారాబాద్ జిల్లా ఇంఛార్జి పగుడాకుల శ్రీనివాసులు వారికి పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ జిల్లా ఆస్పత్రిని తరలించడం తప్పు పట్టడం లేదని ఇందులో ఎలాంటిరాజకీయం లేదని అన్నారు.జిల్లా కేంద్రం లో ఉన్న ఆస్పత్రిని తరలించి నప్పుడు దాదాపు 60 వేల జనాభా ఉన్న జిల్లా కేంద్రంలో ప్రత్యామ్నాయ ఏర్పాటు ఎందుకు చేయలేదనీ ప్రశ్నించారు. దాంతో పట్టణ ప్రజలు వైద్యానికి దూరమయ్యారనీ అందరూ ప్రైవేట్ ఆస్పత్రులకువేల రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారని అన్నారు. అభివృద్ధి విషయంలో బిజెపి ఎల్లవేళలా సహకరిస్తుందని ప్రజలకు ఇబ్బందులు కల్పిస్తే సహించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.



మిగతా 2లో

## పేదల సొంతింటి కలను కాంగ్రెస్ సాకారం చేస్తుంది

- ఎంఎల్ఏ జి. మధుసూదన్ రెడ్డి



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** పేదల సొంతింటి కలలను రాష్ట్ర ప్రభుత్వము నిజం చేస్తుందని ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం అడ్డాకుల మండల కేంద్రంలో రూ 20 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్లు, వాల్మీకి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తర్వాత మండల సమావేశ మందిరం ఏర్పాటు చేసిన సమావేశంలో మండల పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసిన సందర్భంగా మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో మోసం చేసిందని, పదేళ్ల పాలనలో ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఈ సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేసిందని, ఈ ఇండ్ల నిర్మాణాలు పూర్తయిన వెంటనే అదనంగా 1000 ఇండ్లు మంజూరు అవుతాయని పేర్కొన్నారు, ఇల్లు రాలేదని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు. మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు. నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
14 జూన్ 2025

## ఆస్పత్రి ఏర్పాటుకు 4 రోజుల డెడ్ లైన్

(మొదటిపేజీ తరువాయి)

కానీ జిల్లా ఆస్పత్రిని తరలించడంలో అనుమానాలు ఉన్నాయని పెద్ద ఎత్తున కుంభకోణం జరిగిందనీ దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.పట్టణంలో ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదన్నారు. ముందు ప్రత్యామ్నాయం చూపి ఆస్పత్రిని తరలించాల్సి ఉందన్నారు జిల్లా కేంద్రానికి 10 కిలో మీటర్ల దూరంలో ఉన్న మెడికల్ కాలేజీకి ఆస్పత్రినితరలించి అక్కడ ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా ఈ ప్రజా పాలన ప్రభుత్వం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నద ని విమర్శించారు.సి ఎం.సొంత జిల్లాలో ఆస్పత్రి లేని పరిస్థితి దాపురించిందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం బస్తీ దవాఖానలు,పల్లె దవాఖాన లు ఏర్పాటు చేసి ప్రజల ముంగిటికి వైద్యం తీసుకు వస్తుంటే జిల్లా కేంద్రంలోనే ఈ ప్రజా ప్రభుత్వ పాలన వైద్యం లేకుండా చేసిందనీ విమర్శించారు. జిల్లా ఆస్పత్రికి బిజెపి వ్యతిరేకం కాదని అక్కడ ఎలాంటి సౌకర్యాలు లేవని అన్నారు.మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవానికి సిఎం వచ్చిన కనీసం అరకిలో మీటర్రోడ్డు వేయక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. అలాంటి కాలేజీలో జిల్లా ఆస్ప త్రి ఏర్పాటు చేసి ప్రజలకు ఏలాంటి వైద్యం అందించాలని అనుకుంటున్నారని ప్రశ్నించారు. సిఎం.రేవంత్ రెడ్డి ఎన్నికల వెళ్ళ కొడంగల్, నారాయణపేట రెండు నియోజకరాలు రెండు కళ్ళు అని చెప్పి ఇప్పుడు నారాయణపేట కంటిని మూసేసుకున్నారని విమర్శించారు. కొడంగల్కు మాత్రం విద్యాసంస్థలు, ప్రతి గ్రామానికి రోడ్లు వస్తున్నాయి కానీ నారాయణపేటకు వచ్చిన విద్యా సంస్థలు ఇతర ప్రాంతాలకు తరలిపోతున్న యని అన్నారు. సైనిక్ స్కూల్ ఏర్పాటుకు కేంద్రం కట్టుబడి ఉన్న రాష్ట్ర ప్రభుత్వం స్థలం ఉన్నా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పట్టణంలో ఆస్పత్రి ఉన్నపుడు రోజుకు వంద వరకు కాన్పులు అవుతుంటే నేడు 5 కాన్పులు జరగడం లేదని అన్నారు. అలాగే ఓ పి రోగులు ఇక్కడ 5,6 వందల మంది ఉంటే అక్కడ వంద మందికి దాటడం లేదన్నారు రోడ్డు సౌకర్యం లేక విద్యుత్ దీపా లు లేక రోగులు అవస్థలు పడి వైద్యం కోసం వెళ్లాల్సి వస్తున్న దని ఆవేదన వ్యక్తంచేశా రు.ఇది వర్షాకాలం కావడంతో రోగులు ఆస్పత్రికి వెళ్లలేని పరిస్థితి నెలకొన్నదనీ అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాల్సిన రోగులను ప్రైవేట్ ఆస్పత్రులకు దారి మళ్లిస్తున్నారనీ అన్నారు. గుడ్డిగా ఆస్పత్రిని తరలించడం సరికాదని అన్నారు.వెంటనే జిల్లా కేంద్రంలో ఏరియా ఆస్పత్రినీ ఏర్పాటు చేయాలని, ప్రాథమిక ఆరోగ్య చికిత్సల కు,గర్భిణీలకు స్కానింగ్ సెంటర్స్ ఏర్పాటు చేయాలని, చిన్న పిల్లలకు వైద్యం కల్పించాలని డిమాండ్ చేశారు.జిల్లా ఆస్పత్రికి 24 గంటలు అంబులెన్స్ సౌకర్యం ఉండాలనీ, జిల్లా కేంద్రంలో వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఆస్పత్రి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దీక్షకు వివిధ కుల సంఘాలు,వి ఎచ్ పి,భజరంగ్ దళ్, వివిధ వర్గాల ప్రజలు సంఘిభావం తెలిపారు.ఈ దీక్షలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు కెంచే శ్రీనివాసులు,బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్,జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణ, పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్, కార్తిక్, రాఘవేంద్ర, రఘు, కార్తిక్, శ్రీనివాస్ కూర్చోగా కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ శ్యాంసుందర్ గౌడ్,మండల అధ్యక్షురాలు జ్యోతి సాయి బన్న, వివిధ మండలాల నాయకులు, మాజీ కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

## నోట్ బుక్స్ పాఠ్య పుస్తకాలు పంపిణీ

**గోపాలపేట మేజర్న్యూస్:** మండల పరిధిలోని బుద్దారం గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పాఠ్య పుస్తకాలు యూనిఫామ్ పంపిణీ చేశారు అంతేకాక సరస్వతి దేవికి ప్రత్యేక పూజ లు చేసి పాఠశాలలో నూతనంగా చేరిన చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు హెచ్ఎం రాజశ్రీ హెచ్ఎం భాస్కర్ మాజీ సర్పంచ్ లు అచ్యుత రామారావు వెంకటయ్య మాజీ ఎంపిటిసి శ్రీదేవి విష్ణు రాజు శ్రావణ్ కుమార్ చంద్రయ్య పంచాయతి కార్యదర్శి కాశన్న నరేందర్ జగపతి రావు తదితరులున్నారు

## నేటి విద్యార్థులే రేపటి భావిభారత పౌరులు

(మొదటిపేజీ తరువాయి)

శేరుపల్లి గ్రామంలో రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనంను ప్రారంభించి, అయ్యవారిపల్లి గ్రామంలో నిర్వహించినబడిబాట,అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న ఏకరూప దుస్తువులను నోట్ బుక్కులను, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు అయ్యవారిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణపనులకు భూమి పూజ చేశారు ఎమ్మెల్యే మేఘా రెడ్డి పెబ్బేరు, శ్రీరంగపురం మండలాలలోని ఈర్లదిన్నె, బునియాదిపూర్, సూగూరు, గ్రామాల్లో పర్యటించి నూతన పంచాయతీ భవనాలకు అంగన్వాడి భవన నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ , పెబ్బేర్ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు ప్రమోదిని రెడ్డి ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, యాపర్ల రాంరెడ్డి, పెబ్బేరు మండల యూత్ అధ్యక్షులు రాజేష్, వనపర్తి మాజీ, కౌన్సిలర్ బ్రహ్మం చారి, మధుసూదన్ గౌడ్, నాయకులు రంజిత్ కుమార్, వెంకట్ రాములు, శ్రీహరి రాజు, యుగేందర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ కురుమూర్తి, గంధం రాజశేఖర్, వెంకటేష్ సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా చరిత్రలో ప్రథమంగా భారీ స్థాయిలో వరి కొనుగోలు

(మొదటిపేజీ తరువాయి)

అన్నదాతలకు అన్ని సమయాల్లో అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో తనతో పాటు అధికారులు పని చేశారని నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. ఈమేరకు శుక్రవారం తన కార్యాలయంలో కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాలో 1 లక్షా 60 వేల ఎకరాల్లో వరి పంట సాగు జరిగిందని, వ్యవసాయ శాఖ అధికారుల అంచనా ప్రకారం 3 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం దిగుబడి అయ్యిందని, రైతుల అవసరాలకు, విత్తనాల వినియోగానికి అవసరమైన మేరకు వరి ధాన్యం కొనుగోలు చేసేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. నాగర్కర్నూలుజిల్లాలో అనుకూలమైన వాతావరణం, సారవంతమైన నేలలు మరియు నీటి వనరులు సమృద్ధిగా ఉండడంతో వరి పంటల సాగు ఈ సంవత్సరం గణనీయంగా పెరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 232 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, కొనుగోలు కేంద్రాల నుండి నేరుగా జిల్లాలో ఉన్న 142 మిల్లులకు తరలింపు ప్రక్రియను పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇంకా 10,000 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేయాల్సి ఉందని, రానున్న రెండు మూడు రోజుల్లోనే కొనుగోలు ప్రక్రియను పూర్తి చేస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. యాసంగిలో వర్షాలు కురిసినప్పటికీ అందుకు ప్రత్యామ్నాయం ధాన్యం తడవకుండా ఉండేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్లు, ఇతర సౌకర్యాలు కల్పించడంతో పాటు చివరి గింజ వరకు వడ్లను కొనుగోలు చేసి రైతులకు గతంలో కంటే ముందుగానే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసేలా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని స్పష్టం చేశారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభమైనప్పటి నుంచి జిల్లా వ్యాప్తంగా ఉన్న కొనుగోలు కేంద్రాలను తాను సైతం ఆకస్మికంగా తనిఖీలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టామని ఈ విషయంలో రైతులు కూడా తమ తోడ్పాటునందించారని కలెక్టర్ సంతోష్ పేర్కొన్నారు. అన్నదాతల కోసం జిల్లా యంత్రాంగం నిరంతరం తమకు అప్పగించిన బాధ్యతలను నిర్వహించిందన్నారు. ప్రస్తుతం నాగర్కర్నూల్ జిల్లా వ్యాప్తంగా నేటి వరకు 28,705 మంది రైతుల నుండి 1 లక్ష 71 వేల 694 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని... అందులో 26 వేల 314 మంది రైతులకు రూ. 335 కోట్లు ధాన్యం డబ్బులను నేరుగా నిర్దేశిత సమయంలో రైతుల ఖాతాలో జమ చేసినట్లు... అందులో మరో 239 మంది రైతులకు చెల్లించాల్సిన రూ. 60 కోట్లు కూడా త్వరితగతిన రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. జిల్లా చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రప్రథమంగా పెద్ద మొత్తంలో వరి ధాన్యం నేరుగా రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగిందని... అదే సమయంలో ధాన్యం డబ్బులను కూడా వారి ఖాతాల్లో జమ చేశామని ఈ సందర్భంగా కలెక్టర్ సంతోష్ వివరించారు. అలాగే ముమ్ముందు రోజుల్లో కూడా అధికారులు, రైతుల సహకారం, సమన్వయంతో జిల్లాలో రైతులకు అన్ని రకాలుగా సేవలందించడం జరుగుతుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చివరి గింజ వరకు ధాన్యం కొనుగోళ్ళు చేయడం జరుగుతుందని ఈ విషయంలో రైతులు ఏమాత్రం అధైర్యపడరాదని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.

## రేపు మాల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**పాలమూరు మేజర్న్యూస్:** తెలంగాణ మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 2024- 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన మాల విద్యార్థులకు ఈనెల 15వ తేదీ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్లో ఉదయం 11 గంటలకు ప్రతిభా పురస్కారాలు అందజేయనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బండి రమాకాంత్, పవన్ కుమార్, కోశాధికారి ఆంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతి విద్యార్థులతో పాటు నూతనంగా ఉద్యోగం పొందిన ఉద్యోగులు, సంఘంలో ఉన్నత సేవలందించిన సభ్యులను సన్మానం చేయనున్నామని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు దూమర్ల నిరంజన్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాడం ఆంజనేయులు హాజరు కానున్నరని తెలిపారు. జిల్లాలోని మాల విద్యార్థులు, మాల ఉద్యోగస్తులు, ఉద్యోగ సంఘం బాధ్యులు, మాల సంఘాల పెద్దలు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్:** మంగంపేట్ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతిలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులచేత సామూహిక అక్షరాభ్యాసం చేయించిన మాజీ సర్పంచ్ శ్రీనివాసులు ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు సంతోష్. విశాల్. మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందాలి అంటే ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు . ఏ ఏ పి సి చైర్మన్ మంగమ్మ. అంగన్వాడి రజిని, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నిండు ప్రాణాన్ని కాపాడిన నెల్లి రాములు ముదిరాజ్



**మద్దూర్, మేజర్న్యూస్:** మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో గడ్డల బాలరాజ్ తన తల్లి అమృతమ్మ చనిపోవడంతో అంత్యక్రియలు చేయడానికి శవయాత్ర ముందు నడుచుకుంటూ వెళుతుండగా, తల్లి చనిపోయిన బాధలో ఆహారం తీసుకోలేదు, శవం ముందు నడుస్తున్న గడ్డల బాలరాజు ఒక్కసారిగా సోమసిల్లి సీసీ రోడ్డుపై పడిపోవడంతో తలకు మరియు ముఖానికి తీవ్ర గాయాలై, రక్తప్రసవం అయింది. అదే గ్రామానికి చెందిన నెల్లి రాములు ముదిరాజ్ అతన్ని వెంటనే మద్దూర్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అతని ఆరోగ్యం విషమంగా ఉండడంతో మహబూబ్నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాన్ని డాక్టర్లు సూచించగా అక్కడికి వెళ్లారు. అక్కడ కూడా డాక్టర్లు హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్లాలని డాక్టర్లు సూచించారు. చేసేది ఏమీ లేక అక్కడి నుంచి మళ్లీ హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈరోజు మధ్యాహ్నం అతని ముఖము కింది భాగమున సర్జరీ చేయడంతో తన ఆరోగ్యం మెరుగుపడిందని అన్నారు. మానవత్వంతో ఒక నిండు ప్రాణాన్ని కాపాడిన నెల్లి రాములు ముదిరాజును, గ్రామస్తులు, పలువురు అభినందిస్తున్నారు.

## భూ భారతి రెవిన్యూ సదస్సు నిర్వహణ



**దామరగిద్ద మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చాకల్ వానిపల్లి గ్రామం లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిషాట్మకంగా చేపట్టిన భూ భారతి కార్యక్రమం శుక్రవారం ఉదయం మండల అధికారులు చేపట్టారు.ఇట్టి కార్యక్రమంలో రైతులు తమ భూ సమస్యలు ఏవైనా ఉంటే వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రైతులు పలు రకాల సమస్యలను అధికారుల ముందు ఉంచగా వారు స్పందించి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆర్ ఐ బాలరాజ్ డిటి ప్రవీణ్ కుమార్ జూనియర్ అసిస్టెంట్ ఆంజనేయులు సెక్రటరీ రమీజా బేగం మరియు సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు అండగా భూభారతి చట్టం

## - మండల అధ్యక్షుడు కే.ఎం నారాయణ



**మహమ్మదాబాద్ మేజర్న్యూస్:** శుక్రవారం మహమ్మదాబాద్ మండల పరిధిలో గాదిర్యాల్ గ్రామంలో భూభారతి సదస్సు కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు కే.నారాయణ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా భూ సమస్యలను భూభారతి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. రైతులు తమ భూమి సమస్యలను భూభారతి చట్టంద్వారా సులుభంగా పరిష్కరించుచవచ్చు అని తాసిల్దార్ విద్యాసాగర్ రెడ్డి తెలియజేశారు. ఆర్ఐ హైమద్, కేఎం నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం రాఘవేందర్ రెడ్డి.ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్ రెడ్డి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ బాలరాజ్. మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కేశవులు. ఇ హన్మంత్ గౌడ్, జి చంద్రయ్య, శీలం హన్మయ్య, చౌదరి నారాయణ, పంచాయతీ సెక్రెటరీ హాజీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంజనేయులు. హనుమంతు. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాభ్యాసం చేయించిన ఉపాధ్యాయులు



**దామరగిద్ద మేజర్ న్యూస్:** కేంద్ర ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం ఉదయం అక్షరా భ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో ఉపాధ్యాయులు సరస్వతి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజ కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులచే పలక మీద బియ్యం పోసి శ్రీకారం పెట్టించి అందరికీ మిఠాయిలు పంచారు.ఇట్టి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చందు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## సుద్దకల్‌లో గర్భిణీలకు మెడికల్ కిట్ల పంపిణీ : ఉప్పల



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని సుద్దకల్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లను పంపిణీ చేశారు. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, కాశన్న, ఆంజనేయులు, చంద్రశేఖర్, ఆశ వర్కర్లు, మహిళలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం



**మక్తల్ మేజర్ న్యూస్** తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రాథమిక పాఠశాల, ఉప్పర పల్లిలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు రవీందర్ సరస్వతీ దేవి పూజ కార్యక్రమం నిర్వహించి తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులచే సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. రవీందర్ మాట్లాడుతూ చదువులతల్లి సరస్వతి దేవి ఆశీస్సులతో విద్యార్థులు చదువులో చక్కగా రాణించాలని పేర్కొన్నారు. గ్రామ సెక్రెటరీ సాయినాథ్, ఉపాధ్యాయులు పావని, జగదీష్, అంగన్వాడి టీచర్ అరుణ తల్లిదండ్రులు అజయ్ నాయుడు, రాధమ్మ,,అంబిక, నర్సమ్మ పాల్గొన్నారు

## గార్లపాడులో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న గార్లపాడు గ్రామపంచాయతీ లోని అండర్ డ్రైనేజ్ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ దస్తగిరి తెలిపారు. ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నారాయణపేట నియోజకవర్గం శివకుమార్ రెడ్డి సహకారంతో గార్లపాడు గ్రామపంచాయతీ లోని అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామంలో అండర్ డ్రైనేజ్ నిర్మించడం వలన ప్రతి వీధిలో పరిసరాలు శుభ్రంగా ఉంటాయని తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి, శివ కుమార్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కావలి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం

### - జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా 8వ రోజు నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 560 ప్రాథమిక పాఠశాలలు, 125 ప్రాథమికోన్నత పాఠశాలల్లో నూతనంగా ఒకటో తరగతిలో నమోదైన దాదాపుగా 4000 మంది చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వర్తించడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. జిల్లావ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలలకు వచ్చినచిన్నారులతో మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు నూతన విద్యార్థులకు స్వాగతం పలికి అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారని తెలిపారు. ఉపాధ్యాయులు తమ ఒడిలో చిన్నారులను కూర్చోబెట్టి అక్షరాలు దిద్దించే కార్యక్రమాలను నిర్వహించారని తెలిపారు. అంగన్వాడీల నుండి 5000 మంది చిన్నారులు ప్రభుత్వ పాఠశాలలకు రానున్నరని బడి ఈడు పిల్లలందరినీ గుర్తించి బడిలో చేర్చే కార్యక్రమం ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు.

# ఉమామహేశ్వర రిజర్వాయర్ నిర్మాణం చేపట్టొద్దు

### - వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు



**అచ్చంపేట మేజర్ న్యూస్:** బల్మూరు మండలంలో చేపట్టే ఉమామహేశ్వర రిజర్వాయర్ నిర్మాణం చేపట్టవద్దు అంటూబర్నూర్ మండలంలోని బల్మూరు అనంతపురం మైలారం కంబగిరి గ్రామాల రైతులు కోరుతున్నారు. ఉమామహేశ్వర రిజర్వాయర్ లో భూములు కోల్పోతున్న రైతులు అనుమతి లేకుండా రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడాన్ని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు తీవ్రంగా వ్యతిరేకించారు. అనంతవరం గ్రామంలో రిజర్వాయర్లు భూ ములు కోల్పోతున్న రైతులతో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు మాట్లాడుతూ బల్మూరు అనంతవరం మైలారం అంబగిరి గ్రామాల రైతులు 2601 ఒక ఎకరాలు భూములు కోల్పోవాల్సి వస్తుందని, ఇప్పటివరకు రైతాంగానికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సర్వేలు చేపట్టడం ఎవడు నీకు హక్కు ఇచ్చారని ప్రశ్నించారు. భూమి మా హక్కు అయితే ఇక్కడ సర్వే లు చేసే అధికారులకు ఏ హక్కు ఉందని వారు అన్నారు. రైతులను మోసం చేయాలని ప్రయత్నం చేస్తున్నారని రైతాంగమంతా తిరుగుబాటు ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వంలో 2017 భూసేకరణ చట్టాన్ని తీసుకువచ్చి బలవంతపు సేకర ణ చేయడం ఆ చట్టానికి వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమం చేయాలని అన్నారు. రైతులు తన యొక్క వేలిముద్ర తెల్ల పేపర్ మీద పెట్టనంతవరకు మీ భూమి భద్రంగా ఉంటుందని ఎప్పుడైతే తెల్ల పేపర్ మీద ముద్ర పెడతారో అప్పుడు మీకు భూములు కోల్పోవాల్సి వస్తుందని రైతులకు వారు వివరంగా చెప్పారు. ఉమామహేశ్వర రిజర్వాయర్ నిర్మాణం చేపట్టే దానికంటే ఇక్కడ గొలుసు కట్టు చెరువులు రుసుల చెరువు, రామగిరి చెరు వు, కొత్తచెరువు, ఈ మూడు చెరువులలో ఆయకట్టు పెంచి నీటి నిలువను ఉంచి ఈప్రాంత రైతుల భూములకు సాగునీరు ఇచ్చిన వారవుతారని, చెరువుల ద్వారా సాగు నీరు అందించడం వల్ల 2600 ఎకరాల భూములు కోల్పోకుండా కాపాడిన వారు అవుతారని, స్థానిక ఎమ్మెల్యే సర్వే చేసి ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టకుండా ఈ ప్రాంతంలో ఉండే చెరువులను రిజర్వా యర్గా మలిచి అభివృద్ధికి దోహదపడాలని వారు అన్నారు. లేనిచో వ్యవసా య కార్మిక సంఘం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాట కార్యక్రమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి నరసింహులు, అధ్యక్షులు ఆంజనేయులు, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్ నాయక్, వ్యాకాస నాయకులు నాగరాజు, శివకు మార్, సైదులు, రైతులు రాజేష్, అంతయ్య, స్వామి, శీను, బంగారయ్య, మహిళా రైతులు ఉన్నారు.

---

# భూ సమస్యలు పరిష్కరించాలి : రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు



**పాలమూరు మేజర్‌న్యూస్:** జిల్లాలో పేద మధ్యతరగతి రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రైతు సంఘం, రాష్ట్ర నాయకులు ఏ రాములు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఆర్డీవో కార్యాలయంలో భూ సమస్యలపై సూపర్డెంట్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి,గ్రామ సదస్సుల ద్వారా రైతుల సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని చెబుతున్నా అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.న్యాయపరమైన కేసుల్లో నురెవెన్యూ అధికారులు జోక్యం చేసుకొని రైతుల మధ్య తగాదాలు లేకుండా పరిష్కారం చేయాలని కోరారు. హన్వాడ మండలం యారోన్ పల్లి గ్రామంలో పల్లపు చిన్నయ్య తండ్రి భాగంబక్కరే పట్టా చేసుకున్నా, తాసిల్దారులు పరిష్కరించక పోవడంతో ఏళ్ల తరబడి కోర్టులో కేసు నడుస్తుందని తెలిపారు. జడ్చర్ల మండలం చిన్నఆదిరాల గ్రామానికి చెందిన సి బాలకృష్ణయ్య, సి బాలస్వామి, అనేరైతు ఇనాం భూమి ఓ ఆర్ సి కొరకు అనేక సంవత్సరాల నుండి అధికారుల చుట్టూ తిరిగిన సమస్య పరిష్కారం కాలేదని, రెవెన్యూ భూసాధస్సులో కూడా అర్జీలు పెట్టుకున్నారని వివరించారు. జిల్లాలోని రైతుల భూ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మీసాల కురుమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి హనుమంతు, రైతులు చిన్నయ్య, వెంకట్ రాములు, బాలస్వామి, బాలకృష్ణయ్య పాల్గొన్నారు.

---

# కాంగ్రెస్ ప్రజా పాలనలో నెరవేరిన సొంత ఇంటి కల

### - మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు

### - గ్రామాలలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ



**లింగాల, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో నిరుపేద కుటుంబాల సొంతింటి కల నెరవేరిందని, ఇల్లు లేని ప్రతి ఒక్క నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి వారికి అండగా ప్రభుత్వం నిలుస్తుందని మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామాలకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను రాంపూర్, బాకారం, సురాపూర్, మగ్దుంపూర్, కొత్త కుంటపల్లి, ధారారం, క్యాంప్ రాయవరం,రాయవరం గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశాల్లోపంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఇల్లు లేని నిరుపేదలు దగాపడ్డారని, డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తామని మాయ మాటలు చెప్పి మోసపుచ్చారని విమర్శించారు. నిరుపేదలు తమసొంత ఇంట్లో ఆత్మగౌరవంతో బతికే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు గృహాల నిర్మాణ వివిధ దశలలో అందజేయబడుతుందని వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా గృహాలను త్వరితగతిన నిర్మించుకొని ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని సూచించారు. ఇల్లు రాని వాళ్ళు నిరుత్సాహపడవద్దని భరోసా ఇచ్చారు.ఇల్లు లేని పేదలందరికీ ఇల్లు మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఒక్క నిరుపేదకు లబ్ధి చేకూరుతుందని వెల్లడించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు నిరుపేదలకు వర్తించేవిధంగా చూస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముక్తార్, కాంగ్రెస్ నాయకులు పూజారి వెంకటయ్య రాయవరం మాజీ సర్పంచ్ మల్లయ్య, యాదయ్య ,సూరాపురం తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ప్రైవేటు పాఠశాలలలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని ఏబీవీపీ నగర కార్యదర్శి అక్కి వంశీ గౌడ్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కల్వకుర్తి శాఖ ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలలో ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని, ప్రైవేటు పాఠశాలలో అక్రమంగా పుస్తకాలను విక్రయించొద్దని కోరుతూ శుక్రవారం ఎంఈఓ శంకర్ నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అక్కి వంశీ గౌడ్ మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలో పూర్తిగా విద్య ఒక వ్యాపారమైందని ప్రైవేటు పాఠశాలలో ఇష్టారాజ్యంగా ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయకుండా విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారన్నారు, పుస్తకాలు, యూనిఫామ్‌లను ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలలో అధిక ధరలకు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు, కల్వకుర్తిలో కొన్ని పాఠశాలలకు అనుమతి లేకుండానే నడిపిస్తున్నారనీ వెంటనే మండల విద్యాశాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కోరారు, లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వంశీ గౌడ్ హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటికొండ ప్రశాంత్, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**కృష్ణ మేజర్‌న్యూస్:** కున్సి జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సంతోషి అధ్వర్యంలో గ్రామ పెద్దల చేతుల మీదుగా శుక్రవారం విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు, నోట్ బుక్సులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ బడి బాట కార్యక్రమంలో భాగంగా 20 మంది విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో నూతన అడ్మిషన్లు తీసుకున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పాఠశాల లో ఎదుర్కొంటున్న సమస్యలను వివరించినట్లు తెలిపారు. పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు పాఠశాల సిబ్బంది పేర్కొన్నారు. ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సోమ శేఖర్ గౌడ్,క్షీర లింగప్ప మాస్టర్, ఆంజనేయులు ,పిట్టల సిద్ధప్ప, రిటైర్డ్ హెడ్మాస్టర్ రామచందర్, నల్లి శ్రీనివాస్, సుదర్శన్, అశోక్, బాల్రాజ్ ,అన్వర్ ,మల్లికార్జున్, రాజు, పాఠశాల చైర్మన్ దీప, ప్రాథమిక ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్, ఉపాధ్యాయ బృందం నరేందర్, నరసింహులు, ఖాసీం ఆలీ, నర్సింహులు, భారతి, సౌమ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలు పిల్లల భవిష్యత్తుకు పునాదులు : సిడిపిఓ భారతి

**మదనాపురం మేజర్ న్యూస్:** అంగన్వాడి కేంద్రాలు పిల్లల భవిష్యత్తుకు పునాదుల లాంటివని సిడిపిఓ భారతి తెలిపారు. మదనాపురం మండలంలోని తిరుమలాయపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రాలను శుక్రవారం నాడు సందర్శించి అమ్మమాట అంగన్వాడి బాటను నిర్వహించారు.



అలంకార తోరణాలతో అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటుచేసి చిన్నారులకు స్వాగతం పలికారు. రికార్డులను పరిశీలించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. బాలింతలు, గర్భిణీలు, తల్లిదండ్రులకు అందించే పోషకాహారం పై అవగాహన కల్పించారు. చిన్నపిల్లలను అంగన్వాడి సెంటర్లో నమోదు చేయించాలని తల్లితండ్రులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి యశోద, అంగన్వాడీ టీచర్లు రాధ,పద్మ, చిన్నారులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం అమ్మకాలపై కళ్ళు మూసుకున్నారా?

- భోజనం హోటళ్లలో జోరుగా మద్యం అమ్మకాలు
- ఆబ్కారీ శాఖ మంత్రి జిల్లాలోనే ఎదేచ్ఛగా అక్రమ దందా
- హద్దు మీరుతున్న మందుబాబుల వీరంగాలు
- చోద్యం చూస్తున్న అబ్కారీ శాఖ అధికారులు
- ఎక్సైజ్ అధికారుల తీరును ప్రశ్నించిన రాచాల
- అక్రమ మద్యం సిట్టింగ్‌లపై ఈఎస్ శ్రీనివాస్‌కు ఫిర్యాదు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లాలో భోజనం హోటళ్లలో చట్ట విరుద్ధంగా మద్యం అమ్మకాలు జరుగుతున్న కూడా కళ్ళు మూసుకొని చోద్యం చూస్తున్నారా? అని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఎక్సైజ్ అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈమేరకు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ ని కలిసి అక్రమ మద్యం అమ్మకాలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోజనం పేరుతో హోటళ్లు నడుపుతున్న కొందరు గుట్టు చప్పుడు కాకుండా మద్యం అమ్మకాలను అక్రమంగా నిర్వహిస్తున్నారని, కట్టడి చేసి కఠిన చర్యలు చేపట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. స్వయంగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఈ విధంగా అక్రమ మద్యం అమ్మకాలు భోజన హోటళ్లలో జరుగుతుంటే మిగతా జిల్లాల పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. హోటళ్లలో అక్రమ మద్యం దందా కొనసాగుతుండటంతో మహిళలు, సాధారణ పౌరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అక్రమ మద్యం అమ్మకాల వల్ల మందుబాబులు తాగిన మైకంలో వీరంగం సృష్టించిన సంఘటనలు కూడా జిల్లాలో ఇప్పోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. మహిళలు భోజనం చేయడానికి హోటళ్లకు వెళ్లాలంటే జంకుతున్నారని, ఈ తతంగం జిల్లాలో కొనసాగుతున్న విషయం అధికారులకు తెలిసిన కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ బల్మూరు మండల కార్యశాల

## - ప్రధాని నరేంద్ర మోడీ వల్ల దేశ ప్రతిష్ట పెరిగింది



**అచ్చంపేట మేజర్ న్యూస్. :** అహ్మదాబాదులో జరిగిన విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాని మరియు 265 మంది ప్రయాణికులు చనిపోయినవారికి బిజెపి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అచ్చంపేట నియోజకవర్గం బల్మూర్ మండలం కొండనాగుల గ్రామంలో శుక్రవారం బిజెపి మండల కమిటీని మండల అధ్యక్షులు బాలస్వామి యాదవ్ ప్రకటించారు. ఈ సమావేశం లో మాట్లాడినా మండల అధ్యక్షుడు బాలస్వామి యాదవ్ వివిధ విభాగాలకు పార్టీలో క్రియాశీలకంగా పనిచేసే వారికి ప్రాధాన్యత ఇచ్చినట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల వారికి కమిటీలో చోటు కల్పించినట్లు వెల్లడించారు. నూతన కమిటీ సభ్యులు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలో బిజెపిని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బిజెపి మాజీ పార్లమెంట్ కన్వీనర్ బూసి రెడ్డి సుధాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మన దేశానికి గౌరవప్రదమైన నాయకత్వాన్ని అందించిన శ్రీ నరేంద్ర మోదీ గారు ప్రధానిగా పదవిలోకి వచ్చిన 11 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ 11 సంవత్సరాల కాలంలో దేశానికి ఏం జరిగిందో మనందరికి తెలిసిందేనని అన్నారు. ప్రధానమంత్రి అందించిన పరిపాలన సూచితత, సమర్థత, అభివృద్ధి అనే మూడు పదాలకు అర్థం చెప్పే విధంగా ఉందని. 1. అభివృద్ధి పరంగా సౌభాగ్య యోజన, ఉజ్వల యోజన, హర ఘర్ జల్, ఆయుష్మాన్ భారత్ లాంటి పథకాలు సామాన్యుడి జీవితంలో వెలుగులు నింపాయని,లక్షలాది మంది గృహాల్లేని పేదలకు గృహాలు నిర్మించారని.తెలంగాణలోనూ వేలాది మంది మోదీ పథకాల ద్వారా లబ్ధి పొందారని అన్నారు. 2. దేశ భద్రత పరంగా మోదీ నాయకత్వంలో మన సైన్యం మరింత బలపడిందని . సర్జికల్ స్ట్రైక్స్, బాలాకోట్ దాడులు దేశానికి ఒక గర్వకారణం అయ్యాయని . దేశం ముందు %-% రాజకీయం తర్వాత" అనే భావజాలాన్ని మోదీ పాటిస్తున్నారు తెలిపారు. 3. అంతర్జాతీయ స్థాయిలో: మోదీ గారి వల్ల భారత దేశ ప్రతిష్ఠ ప్రపంచంలో పెరిగింది. గ్లోబల్ లీడర్‌గా ప్రపంచ దేశాలన్నీ గౌరవంగా చూస్తున్నాయని . జీ 20 సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించిన ఘనత మోదీదే అని అన్నారు. 4.యువత, వ్యవసాయ రంగం: స్టార్ట్ అప్ ఇండియా, స్కిల్ ఇండియా వంటి కార్యక్రమాలు యువతలో ఉత్సాహం నింపాయని.రైతులకు సాయంగా పీఎం కిసాన్ యోజన ద్వారా నేరుగా డబ్బులు అందించారని . ఇది కేవలం ప్రారంభం మాత్రమే మిత్రులారా. మరోసారి మోదీ నాయకత్వం ద్వారా మన దేశం "విశ్వగురు భారత్"గా ఎదగాల్సిన సమయం ఇదని చెప్పారు. అందుకే, మీ అందరిని కోరుకుంటున్నానని మోదీ చేతిలోనే మన భవిష్యత్తు భద్రమై ఉంటుంది. బీజేపీకి మద్దతు ఇవ్వండి. అభివృద్ధి, భద్రత, సమానత కోసం ఓటు వేయండి అని సమావేశం ఉద్దేశించి ప్రసంగించారు,ఈ కార్యక్రమంలో ,సెంట్రల్ రైల్వే బోర్డ్ మెంబర్ ధర్మ నాయక్ ,రాష్ట్ర కాన్సిల్ సభ్యులు బాలాజీ, జనరల్ సెక్రెటరీ సైదులు గారు మండల ఉపాధ్యక్షులు శివాజీ, సురేష్ గౌడ్ మండల్ సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# ఐటిడిఏపిటిసి ఆధ్వర్యంలో చెంచులకు ప్రత్యేక వైద్య శిబిరాలు



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఏ) పిటిజి చెంచు మన్ననూర్ వారిచే చెంచులకు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం వటువర్లపల్లి పిహెచ్‌సి భౌరాపూర్ సింగిడి గుండాల మేడి మోలకల చెంచుపెంటల్లో బుధవారం వైద్య %ఆ% ఆరోగ్య శాఖ మరియు (ఐటిడిఏ )వారు సంయుక్తంగా కలిసి ఆ పెంటలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. శుక్రవారం 123మందికి ఆరోగ్య పరీక్షలు జరిపి అవసరమైన చికిత్స అందించారు. 21మందికి రక్త నమూనాలను సేకరించి నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ కు పంపించారు.వర్షాకాలంలో దోమ కాటు వ్యాధులైన మలేరియా డెంగు గురించి అవగాహన కలిగించి దోమలు పుట్టకుండా కుట్టకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మరియు శుభ్రమైన నీరు, చేతుల పరిశుభ్రత గురించి అవగాహన కలిగించారు. గర్భవతుల పరీక్షల కొరకు 102 వాహన సేవలు వినియోగించుకోవలసిందిగా తెలియజేశారు. గర్భవతులు ప్రసవతేది కంటే పది రోజులు ముందుగా అచ్చంపేట ప్రాంతీయ ఆసుపత్రిలో చేరాలని గ్రామ ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఐ టి డి ఏ వైద్యాధికారి కళ్యాణ్ సాగర్, పీఎం జన్మన్ వైద్యాధికారి డాక్టర్ సంధ్యారాణి డాక్టర్ మోతిలాల్ నాయక్, అచ్చంపేట ఉప మలేరియా అధికారి బికులాల్, డిపిఎంవో మధుమోహన్, టిపిఎం సేవియా, సూపర్వైజర్ శంకరమ్మ ల్యాబ్ టెక్నీషియన్ ఆకాష్,హెల్త్ అసిస్టెంట్ రాజేష్ పాల్గొన్నారు.

## మాజీ శాసనసభ్యులు దివంగత నేత కొత్తకోట దయాకర్ రెడ్డికి ఘన నివాళులు



**మాగనూర్ మేజర్ న్యూస్:** మండలం కేంద్రంలో మాజీ శాసనసభ్యులు దివంగత నేత కొత్తకోట దయాకర్ రెడ్డి 2వ వర్ధంతి సందర్భంగా అభిమానులు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రవీందర్ మాట్లాడుతూ మక్తల్, దేవరకద్ర నియోజకవర్గాలు రెండు కళ్ళుగా భావించి ప్రజల్లో చేరగని ముద్ర వేసి దేశంలో ఒకే పార్టీలో ఉండి భార్యాభర్తలు శాసనసభకు వెళ్ళిన ఘనత కొత్తకోట దయాకర్ రెడ్డి దంపతులది అన్నారు. కార్యకర్తలను ప్రేమతో పేరు పెట్టి పిలిచి వాల కష్ట సుఖాల్లో తోడు ఉంటూ! కార్యకర్తను తమ సొంత కుటుంబాల్లో ఒక్కడిగా భావించేవారు, తన ఇంటికీ వెళ్ళినా ప్రతి ఒక్కరికీ అన్నం పెట్టి కడుపు నింపిన గుణం ఆయనది. ఆయన మన మధ్య ఇప్పుడు లేకపోయినా ఇప్పుడికీ ఆయనను కార్యకర్తలు గుర్తు చేసుకున్నప్పుడల్లా వాళ్ళ హృదయాలు కన్నీటితో తడుస్తూనాయి అంటే దయాకర్ రెడ్డి అంటే ఏంటో దానికి నిదర్శనం ఇదే! ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎందరినో నాయకులుగా తయారుచేసినారు, కార్యకర్త స్థాయి నుంచి నాయకులుగా తీర్చిదిద్దారు. ఆయన తయారుచేసిన నాయకుల్లో నేడు మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఒక్కరూ అన్నారు. దయాకర్ రెడ్డి ఆశయ సాధనలో మనం అందరం భాగం అవుదాం అన్నారు. అనంతరం స్థానిక ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నరసింహ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ తిప్పయ్య, ఉపసర్పంచ్ సుధాంజనేయులు, యాకుబ్ అలీ, పూంజనూర్ మహాదేవ్, వేణుగోపాల్, బివియన్ నరేష్, తాయప్ప, వాకిటి వాభి, మారెప్ప, టి.రమేష్,రవి, సురేష్, మహేష్, కృష్ణ రెడ్డి, పి.నర్సింలు ఆంజనేయులు గౌడ్,మహాదేవ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోట దయాకర్ రెడ్డికి ఘన నివాళులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** దివంగత నేత మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి 2వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండలంలోని గుడేబల్లూర్ లోని టై రోడ్డు వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి మాజీ ఎమ్మెల్యే కొత్తకోట దయాకర్ రెడ్డి ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. కార్యకర్తను తమ సొంత కుటుంబాల్లో ఒక్కడిగా భావించేవారు, తన ఇంటికీ వేళ్ళినా ప్రతి ఒక్కరికీ అన్నం పెట్టి కడుపు నింపిన గుణం ఆయనదన్ని చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లింగప్ప, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ లక్ష్మి నారాయణ, మాజీ ఉప సర్పంచ్ సద్దాం, నాయకులు రాకేష్, శివరాజప్ప గౌడ్, గుండప్ప, ఆంజనేయులు, హనుమంతు, శంకర్, మహదేవ్, శంకరప్ప, జంపయ్య, భీమ్, స్వామి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోయపల్లి ప్రాథమిక పాఠశాలలో అక్షరాభ్యాసం



**పాలమూరు మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని బోయపల్లి ప్రాథమిక పాఠశాలలో నూతన విద్యార్థులకు ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకంతో తమ చిన్నారులను చేర్పించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాది ఒకటో తరగతి విద్యార్థుల నుంచి కంప్యూటర్ విద్యను పాఠ్యాంశంగా అందించబోతున్నామని, ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు ఉంటారని, విద్యార్థులకు నాణ్యమైన విద్యబోధన జరుగుతుందని, తల్లిదండ్రులు విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## ఖానాపూర్‌లో అంగన్వాడి బడిబాట



**బిజినపల్లి మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని ఖానాపూర్ గ్రామంలో శుక్రవారం అమ్మ మాట అంగన్వాడి అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు అంగన్వాడి సూపర్వైజర్ రేణుకా దేవి ఆధ్వర్యంలో గ్రామస్తులు అంగన్వాడి టీచర్స్‌తో పాటు విద్యార్థులతో కలిసిర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు మూడు సంవత్సరాల పైబడిన చిన్నారులను అంగన్వాడీలో చేర్పించాలని కోరారు అంగన్వాడీలో చిన్నారులకు విద్యాభ్యాసంతో పాటు పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి రాధమ్మ సుమతి హెల్పర్స్ పద్మ పార్వతమ్మ తదితరులు ఉన్నారు

## నీతి అయోగ్ పై ఎనిమరేటర్లకు శిక్షణ



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం గ్రామాలలో బిపిఎల్ కింద ఉన్న కుటుంబాలను, వికలాంగు కుటుంబాలను విద్యకు దూరంగా ఉన్న కుటుంబాలను తదితర అంశాలపై నిర్వహించే నీతి అయోగ సర్వే ఏవిధంగా చేయాలి అనే అంశంపై పంచాయతీ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్, ఆశ వర్కర్లు, వివో ఏ ఎస్ లకు నీతి అయోగ్ నరేష్ ట్రైనింగ్ నిర్వహించి శిక్షణ ఇచ్చారు.

## డివిటిపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీ విద్యార్థులకు వాహన సౌకర్యం కల్పించాలి



**పాలమూరు మేజర్ న్యూస్:** దివిటిపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీ నుండి దివిటిపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు, జడ్.పి.హెచ్.ఎస్ ఎదిర ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు వాహన సౌకర్యం కల్పించాలని దివిటిపల్లి డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ శుక్రవారం కలెక్టరేట్ లోని డీఈవో కార్యాలయ సూపరింటెంట్ శంభూ ప్రసాద్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబల్‌బెడ్ రూమ్‌కాలనీ నుండి విద్యార్థులు దివిటిపల్లి స్కూలుకు వెళ్లాలంటే ప్రతిరోజు రైల్వే పట్టాలు దాటుతూ ఇబ్బందులకు గురవుతున్నారని, ఆర్థిక స్తోమత లేని పేదవాళ్ళు దివిటీపల్లి ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులను పంపిస్తున్నారని తెలిపారు. సుమారు 40 మంది విద్యార్థులు దివిటిపల్లి, ఎదిర పాఠశాలలకు వెళుతున్నారని, బడిబాట సందర్భంగా వాహన సౌకర్యం కల్పిస్తే తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపిస్తామని తల్లిదండ్రులు గుర్తు చేశారని తెలిపారు. బడిబాట కార్యక్రమంలో 20 మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం జరిగిందని, అధికారులు చొరవతీసుకోవాలని, పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని వాహన సౌకర్యం కల్పించాలని కోరారు.

## ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం



**గండీడ్ మేజర్‌న్యూస్** చిన్నవార్వాల్ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతిలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులచేత సామూహిక అక్షరాభ్యాసం చేయించిన ఉపాధ్యాయులు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన బోధన అందాలి అంటే ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అంగడి అరుణదేవి, ఉపాధ్యాయులు బోరు కృష్ణయ్య, బి.మల్లేష్,కె. వెంకటయ్య, సికిందర్, తుకారం, గ్రామస్తులు గొడుగు కొండయ్య,దాసరి కుమార్, పెంటయ్య, బి.రాములు పాల్గొన్నారు.

## నాచహల్లి గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించిన ఎంపీడీవో



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాచహళ్లి గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించిన ఎంపీడీవో రాఘవ ఈ సందర్భంగా ఎంపీడీవో గ్రామంలో డోర్ టు డోర్ విజిట్ చేశారు పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా తగుచర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల నందు అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని హెడ్మాస్టర్‌కి సూచించారు. ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి పంచాయతీ కార్యదర్శి నూతన్ అంగన్వాడీ టీచర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విమాన ప్రమాద సంఘటనకు బాధ్యతగా ప్రధాని రాజీనామా చేయాలి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్




**పాలమూరు మేజర్ న్యూస్:** విమాన ప్రమాదంలో 290 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, విమాన ప్రమాద సంఘటనకు బాధ్యతగా దేశ ప్రధాన మంత్రి, విమానయానశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బాల్‌కిషన్ అన్నారు. శుక్రవారం ఆపార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ నాయకులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. విమానప్రమాదంలో మరణించిన 241మంది ప్రయాణికులు, జూనియర్ మెడికోలకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బి. బాలకిషన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. భారత ప్రయాణికులతో పాటు వివిధ దేశాలకు చెందిన ప్రయాణికులు మృత్యువు పాలు కావడం ప్రజలు అందరినీ కంటతడి పెట్టిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. చనిపోయిన ప్రతి ఒక్కరికి కోటిన్నర పరిహారం, సెంట్రల్ గవర్నమెంట్‌లో ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపల్లి రాము, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు, సిపిఐ నాయకులు వెంకటయ్య,శ్రావణ్ కుమార్, హనుమంతు పాల్గొన్నారు.

## గుడిసె దగ్ధమైన ప్రియాంక దేవేందర్ లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**మదనపురం మేజర్ న్యూస్:** మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో ఇటీవల పలుసా ప్రియాంక దేవేందర్ దంపతుల గుడిసె దగ్ధం అయినా విషయం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి పలుసా ప్రియాంక దేవేందర్ దంపతులకు ఆర్థిక సహాయం అందించి వారికీ వెంటనే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చైయవలసిందిగా ఎంపీడీఓను సూచించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ వర్ధన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ వాకిటి సత్యం కాంగ్రెస్ నాయకులు గొల్ల శ్రీనివాసులు, నరేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, సాయి బాబా, రాములు గౌడ్, పరశురామ్ రెడ్డి, రాజి రెడ్డి, బాల కృష్ణరెడ్డి, డీలర్ నర్సింహా, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్‌లో అంగన్వాడి బడిబాట




**బిజినపల్లి మేజర్ న్యూస్:** మండలపరిధిలోని ఖానాపూర్ గ్రామంలోశుక్రవారం అమ్మమాట అంగన్వాడి అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు అంగన్వాడి సూపర్వైజర్ రేణుకా దేవి ఆధ్వర్యంలో గ్రామస్తులు అంగన్వాడి టీచర్స్ తోపాటు విద్యార్థులతో కలిసిర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు మూడు సంవత్సరాల పైబడిన చిన్నారులను అంగన్వాడీలో చేర్పించాలని కోరారు అంగన్వాడీలో చిన్నారులకు విద్యాభ్యాసంతో పాటు పౌష్టికాహారం అందజేయడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి రాధమ్మ సుమతి హెల్పర్స్ పద్మ పార్వతమ్మ తదితరులు ఉన్నారు

## పదరలో కురిసిన భారీ వర్షం





**పదర. మేజర్ న్యూస్.** పదర మండల కేంద్రంలో పరిధిలోని గ్రామాలలో శుక్రవారం నాడు సాయంత్రం భారీ వర్షం కురిసింది. ప్రస్తుతం రైతులు చదును చేసుకున్న తమ తమ వ్యవసాయ పొలాల్లో పత్తి విత్తనాలను వేసే పనిలో నిమగ్నమైనారు. ఈ వర్షం వలన గురువారం నాడు వేసిన విత్తనాలకు అంతకంటే ముందు వేసిన విత్తనాలకు ఎంతో ఉపయోగం. అయితే శుక్రవారం నాడు వేసిన విత్తనాలకు రైతులకు నష్టం జరిగిందని చెప్పవచ్చు. నల్లమల్ల ప్రాంతంలో సాగునీటి వనరులు లేనందున వర్షాధారం. బోరుబావులపై ఆధారపడి రైతులు వ్యవసాయం చేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యం. అకాల వర్షాల కారణంగా. వర్షాలు లేకపోవడం. తదితర కారణాలతో పంట దిగుబడి రాక. పంటలు ఎండిపోయి ప్రతి ఖరీఫ్. ర బి సీజన్లో రైతులు సాగుచేసిన అన్ని పంటలకు ఎన్నో అవరోధాలు ఏర్పడుతున్నాయి. బ్యాంకులలో రైతులు తీసుకున్న పంట రుణాలతో పాటు. పంటల బీమాను సక్రమంగా అమలు చేసి పంటలు దెబ్బ తిన్న రైతులకు పంట నష్టపరిహారం చెల్లించి ఆదుకుంటే రైతులకు ఎంతో భరోసా ఇచ్చినట్లు అవుతుంది. ఈ వర్షం వలన వాహనాల రాకపోకలకు ఎంతో అవరోధం ఏర్పడ్డది. అదేవిధంగా చెరువులలోకి. కుంటలలోకి నీరు వచ్చింది. స్పందించి పంటల బీమాను అమలు చేసి ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కాంగ్రెస్‌లోకి బాలస్వామి



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** బిజెపి మాజీ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు, మండలపరిధిలోని రేకుల చౌడపూర్ గ్రామానికి చెందిన బాలస్వామి ఆధ్వర్యంలో బిజెపి, టిఆర్ఎస్, బీఎస్పీ, పార్టీలకు చెందిన నాయకులు భారీగా శుక్రవారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి,మాజీ డిసిసి అధికార ప్రతినిధి జనంపల్లి దుష్యంత్ రెడ్డిల సమక్షంలో హైదరాబాదులో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి నివాసంలో బాలస్వామిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ద్వారానే సాధ్యమవుతుందని, అభివృద్ధిని, సంక్షేమ పథకాలను రెండింటిని మేలవించి పాలన అందిస్తున్నందున ,ప్రభుత్వంలో భాగస్వామ్యమై మండలాన్ని గ్రామాలను అభివృద్ధి చేసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామచంద్రయ్య, కాంగ్రెస్ మండల యువత అధ్యక్షులు నీలకంఠ, శంకర్ నాయక్, ఆనంద్, కొల్లి నరసింహులు, చిర్ప సత్యం, ఎరుకలి రాము, వెంకటేష్, సంతోష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలకు పరిష్కారం



**వంగూరు మేజర్‌న్యూస్ :** రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులకు భూభారతి చట్టం ప్రకారం పరిష్కారం లభిస్తుందని తహసిల్దార్ మురళీమోహన్ డిప్యూటీ తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దిండి చింతపల్లి గ్రామంలో తహసిల్దార్ పోల్కంపల్లి గ్రామంలో డిప్యూటీ తహసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించబడ్డాయి. ఇట్టి రెవెన్యూ సదస్సులలో రైతులు వివిధ రకాల భూసమస్యలపై దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. భూసమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను రైతులు కోరుతున్నారు. పోల్కంపల్లి గ్రామంలో కొంతమంది రైతులు ఎన్నో ఏళ్లుగా కొనుగోలు చేసి సేద్యం చేస్తున్న గైరాన్ భూముల అమలు సాదా బైనా మా విషయంలో అధికారులతో వాగ్వివాదానికి దిగారు. ఈ సందర్భంగా తహసిల్దార్ డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన భూభారతి చట్టం 2025 ప్రకారం రైతుల సమస్యలు పరిష్కరించబడతాయన్నారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ పూర్తి చేసి భూ సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. భూభారతి చట్టం ద్వారా రైతాంగ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీహరన్నకు కీలక బాధ్యతలు





**కృష్ణ మేజర్ న్యూస్ :** ఇటీవల తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన డాక్టర్ వాకిటి శ్రీహరి కి రాష్ట్ర ప్రభుత్వం కీలక బాధ్యతలు పశుసంవర్ధక , డైయిరీ అభివృద్ధి, మత్స్యశాఖ తో పాటు క్రీడలు ,యువజన సర్వీసుల శాఖను కేటాయించడం పట్ల శుక్రవారం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్, సీనియర్ నాయకులు పల్లె సురేష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలినుంచి కాంగ్రెస్ పార్టీ లోనే దాదాపు 30 ఏళ్లుగా పార్టీని నమ్ముకొని సామాన్య వ్యక్తి నుంచి మంత్రి పదవి దాకా కొనసాగిన వాకిటి శ్రీహర్ అన్నకు కాంగ్రెస్ పార్టీ గుర్తించి మంత్రి పదవిని కేటాయించడం హర్షణీయమన్నారు. సోనియా గాంధీ ,రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ,కేసి వేణుగోపాల్ ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ఇతర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీహరన్న నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని ఆకాంక్షించారు. ఆనంతరం మంత్రిగా నూతన శాఖల బాధ్యతలు చేపట్టడంతో పాటు ఖమ్మం జిల్లాకు ఇంచార్జీ మంత్రి గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం సందర్భంగా మంత్రి కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు.

## ప్రభుత్వ బడుల పటిష్టతే లక్ష్యంగా కృషి చేస్తం

### - మండల విద్యాశాఖ అధికారి కృష్ణారెడ్డి




**దామరగిద్ద మేజర్‌న్యూస్:** నైపుణ్యం గల ఉపాధ్యాయుల బోధనతో ప్రభుత్వ బడులను పటిష్టం చేయడమే లక్ష్యంగా కృషి చేద్దామని దామరగిద్ద మండల విద్యాశాఖ అధికారి కృష్ణారెడ్డి, తపస్ జిల్లా అధ్యక్షులు షేర్ కృష్ణారెడ్డి అన్నారు.తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం బడిబాట ప్రచార రథం దామరగిద్ద మండలం చేరుకున్న సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడి సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తపస్ సామాజిక బాధ్యతతో చేస్తున్న వినూత్న ప్రచార కార్యక్రమాన్ని ఎంఈఓ అభినందించారు. ప్రచార రథం కంసాన్‌పల్లి, మొగల్ మడ్క, కాన్‌కుర్తి గ్రామాలలో ప్రచారం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అన్నపూర్ణ, తపస్ నాయకులు తిరుపతయ్య, శ్రీనివాస్, శశిధర్, అంజలయ్య, నవ్యశ్రీ, కర్ణాకర్, సంతోష్, మల్లికార్జున్, శంకర్, బాలమురళి, సత్యనారాయణ రెడ్డి, మాధురి, అపర్ణ,లకన్, నరేష్, తదితరులు పాల్గొన్నారు

## సూర్య వార్తకు స్పందన


పాఠశాల ప్రాంగణంలో పొంచి ఉన్న ప్రమాదం !
- పసిప్రాణాలతో ఎందుకు ఈ నిర్లక్ష్యం?



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** శుక్రవారం సూర్య తెలుగు దినపత్రికలో ప్రచురితమైన" పాఠశాల ప్రాంగణంలో పొంచి ఉన్న ప్రమాదం" అనే కథనానికి అధికారులు తక్షణమే స్పందించి తెరిచి ఉన్న బోరు బావిని మూసివేశారు. ఈ విషయం పట్ల గ్రామస్తులు, విద్యార్థుల, తల్లిదండ్రులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## కొట్లాడితే ఒక్కరే గెలుస్తారు... రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారు

### - నేడు జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ

### - ప్రిన్సిపల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి బి పాపిరెడ్డి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** ఇరువురు వివిధ కేసుల్లో ఇరుక్కొని కొట్లాడుకుంటే ఒక్కరే గెలుస్తారని.... రాజీ పడితే ఇద్దరూ గెలుస్తారని ప్రిన్సిపల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి బి పాపిరెడ్డి అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు నేడు నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో కోరారు. లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమయ్యే కేసులకు పైకోర్టులో ఆపిల్ ఉండదని పేర్కొన్నారు. పరిష్కరించుకోదగిన కేసులను లోక్ అదాలత్ లో పాల్గొని రాజీ మార్గంలో పరిష్కరించుకోవాలని కోరారు. జిల్లాలోని ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న కేసులకు సంబంధించిన కక్షిదారులు లోక్ అదాలత్ లో పాల్గొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులు మండలపరిధిలోని గ్రామాలలో కొనసాగుతున్న. శుక్రవారం రేకులచౌడపూర్ గ్రామంలో తహసిల్దార్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, లోకిరేవు గ్రామంలో డిటి సువర్ణ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు కొనసాగాయి, రేకుల చౌడపూర్ లో13,లోకిరేవులో18 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ శంకర్ నాయక్, నాయకులు శంకర్ నాయక్,తహసిల్దార్ కార్యాలయం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాలుర ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సామూహిక అక్షరాభ్యాసం



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** ఉప్పునుంతలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఆద్వర్యంలో ఒకటవ తరగతిలో చేరిన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు గాజుల వెంకటేష్, చందన, సంగీత లు మాట్లాడుతూ అక్షరాలు అనేవి ఏ భాషకైనా ప్రాథమికమైనవని, అక్షరాలతో పదాలు, వాక్యాలు, పేరాలు తయారు అవుతాయని అందుకే విద్యార్థులకు అక్షరాలను, వాటి శబ్దాలను అర్థవంతమైన కృత్యాధార పద్ధతిలో ఆట పాటలతో నేర్పిస్తున్నామని, చదవడం ద్వారా జ్ఞాన నిర్మాణం జరుగుతుందని, రాయడం ద్వారా భావ వ్యక్తీకరణ చేయొచ్చని, విద్య మనిషిని మహోన్నతుడిని చేస్తుందన్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన సింగిల్ విండో డైరెక్టర్ ఆలూరి శ్రీనివాసులు, యువజన నాయకులు మేడమోని భాస్కర్, మాజీ యంపిటిసి పాత్కుల సైదమ్మ రామచంద్రయ్య మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకోవాలన్నారు. విద్యార్థులకు పలకలు అందించిన ఆలూరి శ్రీనివాసులు గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు చెవ్వ పద్మ, విద్యార్థుల తల్లిదండ్రులు బాజ కోటేశు, మస్కూరి మల్లేష్, పాత్కుల కొండలు, సున్నం కుర్మయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# హైరిస్క్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించండి

## - సీజనల్ వ్యాధుల నివారణ పై ప్రజలకు అవగాహన కలిగించండి
## - జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి





**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** హైరిస్క్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ. క్షేత్రస్థాయి సిబ్బంది ఇంతకుముందు గత సంవత్సరం ఎక్కువగా డెంగ్యూ, మలేరియా, నీళ్ల విరోచనాలు, జ్వరాలు నమోదైన గ్రామ మరియు పట్టణ ప్రాంతాల్లో అంటు వ్యాధుల నివారణ పై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. దోమ కాటు వ్యాధులైన డెంగ్యూ, మలేరియా , చికున్ గున్యా రాకుండా ప్రతి శుక్రవారం పొడి దినం(డ్రై డే) పాటించాలని, దోమలు ఇంట్లోకి ప్రవేశించకుండా కిటికీలకు తలుపులకు ఇనుప జాలీలను బిగించుకోవాలని, దోమతెరలు వాడాలని, ఇంటి ఆవరణలో , పరిసరాలలో నీరు నిలవకుండా చేసుకోవాలని, పాత టైర్లు, పనికిరాని ప్లాస్టిక్ మరియు గాజు సీసాలు, డిస్పోజబుల్ కప్పులు, కొబ్బరి చిప్పలు తమ ఇంటి ఆవరణలో లేకుండా చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, మరియు అనుమానం ఉన్న వారి రక్త నమూనాలను టి-డయాగ్నొస్టిక్ హబ్ కు ప్రతినిత్యం పంపాలని తెలియజేశారు. కలుషితమైన నీరు ఆహారం ద్వారా వ్యాపించే టైఫాయిడ్, డయేరియా తదితర వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేయాలని , ముఖ్యంగా పరిశుభ్రమైన త్రాగునీరు, చేతుల పరిశుభ్రత , పరిసరాల పారిశుధ్యం గురించి ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు అవగాహన కలిగించాలని తెలియజేశారు. గాలి ద్వారా వ్యాపించే స్వైన్ ఫ్లూ, కోవిడ్- 19 నివారణ గురించి ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. జూన్ 16వ నుండి జులై 31 వ తారీకు వరకు నిర్వహించబోతున్న "నీళ్ల విరేచనాలను ఆపండి" కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు ఐదు సంవత్సరాలలోపు చిన్నారుల ఇంటికి వెళ్లి ముందస్తు జాగ్రత్తగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలని, డయేరియా కలిగిన పిల్లలకు జింక్ మాత్రలు, ఓ ఆర్ ఎస్ పాకెట్లు ఇవ్వాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డివిజన్ ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట దాస్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ప్రదీప్, ఎపిడెమియాలజిస్ట్ ప్రవల్లిక, ఎ .ఎం. ఒ ఆర్. శ్రీనివాసులు, డిపిఒ రేనయ్య, ఏపీవో విజయ్ కుమార్ ,రాజేష్ వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఎం ఎల్ హెచ్ పి లు, పర్యవేక్షణ సిబ్బంది, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# కలెక్టర్ సుడిగాలి పర్యటన

**గుండుమాల్ మేజర్‌న్యూస్ :** మండలం కేంద్రంలో నిర్మిస్తున్న ఇంటిగ్రెటెడ్ మండల కంప్లెక్స్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు శుక్రవారం సుడిగాలి పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ గుండుమాల్ మండలకేంద్రంలో ఇంటిగ్రేటెడ్ కార్యాలయాన్ని బేస్ మెంట్ లెవెల్ పరిశీలించారు అనంతరం మండలంలోని బోగారం నుండి అమ్మికుంట, హన్మంపల్లి నుండి కడంపల్లి గ్రామాలను కలుపుతూ రహదారి నిర్మాణ పనులను బ్రిడ్జ్ నిర్మాణం పనులను పరిశీలించి అక్టోబర్ వరకు బ్రిడ్జ్ నిర్మాణం పూర్తి చేస్తామని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు చేయాలని కొడంగల్ నియోజకవర్గంలో పంచాయతీరాజ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు సూచించారు అనంతరం బోగారం గ్రామ పంచాయతీ ప్రభుత్వ పాఠశాల పనులను పర్యవేక్షించారు కలెక్టర్ వెంబడి జిల్లా అధికారులు స్థానిక అధికారులు నాయకులు ఉన్నారు.





# మర మగ్గాల కార్మికులచే త్రిఫ్ట్ ఫండ్ దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వము మర మగ్గాల కార్మికులకు నేతన్న పొదుపు పథకము త్రిఫ్ట్ ఫండ్ పునః ప్రారంభము చేసి నూతన మార్గదర్శకములు విడుదల చేసినట్లు చేనేత జౌళి శాఖా సహాయ సంచాలకులు డి. బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకము యొక్క గడువు 24 నెలలుగానిర్ణయించారు.అందుకుగాను మర మగ్గాల కార్మికులు, అనుబంధ కార్మికుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. దరఖాస్తు దారుడు తమ దరఖాస్తుతో ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ కాపీ,ఆర్ డి 1,ఆర్ డి 2 దరఖాస్తు ఫారములు,4పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతచేసి సమర్పించాలనిసూచించారు. దరఖాస్తు చేసుకొనుటకు మర మగ్గాల కార్మికులు, అనుబందమైన పనులు చేయువారు అర్హులు అని తెలిపారు. డైయింగ్, డిజైనింగ్, వార్పింగ్, వైండింగ్ చేసే వారు.18 ఏళ్ల వయస్సు నిండి ఉండవలెనని, కనీసం 50 శాతం వార్షిక ఆదాయం చేనేత వృత్తి ద్వారా పొంది ఉండవలెనని, మగ్గము యొక్క జియో టాగ్ నెంబర్లు కలిగి ఉండవలెనని తెలిపారు. ఈ పథకము మరమగ్గాల కార్మికులు ఏ జాతీయ బ్యాంకులో తన యొక్క అకౌంట్ ను కలిగియున్నాడో అదే బ్యాంకులోనే కార్మికుడు సహాయ సంచాలకుల పేరు మీద ఉమ్మడిగా రెండు అకౌంట్లు ఆర్ డి 1,ఆర్ డి %=ణ% 2 లను తెరవాల్సి ఉంటుందని అన్నారు. కార్మికుని యొక్క వేతనములోని 8 శాతం మొత్తాన్ని చేనేత కార్మికుడు యొక్క ఆర్ డి 1అకౌంట్ లో ప్రతి నెల 15వ తేది లోగా జమ చేస్తే ప్రభుత్వం 8 శాతం వాటాను అకౌంట్‌లో జమచేయుటకు ఒప్పందము చేసుకోవలెనని తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 29 వరకు చేసుకోవాలని తెలిపారు

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
గద్వాల జిల్లా :
గద్వాల రూరల్, టౌన్, అయిజ, రూరల్,
ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల,
ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757
6305740350

# అమ్రాబాద్ నుండి మద్దిమడుగు ఆలయానికి వెళ్లే రోడ్డు విస్తరణ గురించి సీఎంను కలిసిన ఎస్‌డిఈ



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం పదర మండలం పరిధిలోగల శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయానికి వెళ్లే దారి విస్తరణ గురించి శుక్రవారం ఎస్ డి ఈ దేశవత్ చందు హైదరాబాద్ లోని తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి స్వగృహం లో స్థానిక శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ తో మరియు మంత్రివర్యులు వాకిటి శ్రీహరి తో కలిశారు. అనంతరం ఎస్ డి ఈ దేశవత్ చందు మాట్లాడుతూ పదర మండలంలోని నల్లమల అటవీ ప్రాంతంలో మద్దిమడుగు గ్రామంలో శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయం ఉన్న శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయం కి పదర మండల కేంద్రం నుండి చిట్లంకుంట మరియు చిట్లంకుంట గ్రామం నుంచి, ఇప్పలపల్లి గ్రామం, నుంచి మద్దిమడుగు దేవాలయం వరకు రోడ్డు రహదారిని వెడల్పు కోసం మరియు మద్దిమడుగు ఆంజనేయ స్వామి దేవాలయ ఆవరణంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఆలయ ప్రాంగణంలో 100 పడక గదుల కోసం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని తెలంగాణ మంత్రి వర్యులు వాకిటి శ్రీహరి మరియు టీపీసీసీ ఉపధ్యక్షులు అచంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సన్మానించి, మద్దిమడుగు ఆలయ అభివృద్ధి కోసం 10 కోట్లను విడుదల చేయాలనీ లెటర్ ను అందించినట్లు దేశవత్ చందు తెలిపారు.

# రెవెన్యూ సదస్సులతో భూ సమస్యల పరిష్కారం : ఆర్డిఓ శ్రీను నాయక్



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** భూభారతి రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారమవుతాయని ఆర్డిఓ శ్రీను నాయక్ తెలిపారు. శుక్రవారం కల్వకుర్తి మండల కేంద్రం, తర్నికల్ గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఆర్డిఓ శ్రీను నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టానికి రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం చుట్టిందని భూ సమస్యలు ఉన్న రైతులందరూ రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని వాటిని పూర్తిస్థాయిలో విచారించి పరిష్కారం చేస్తామని ఆర్డిఓ శ్రీను నాయక్ వెల్లడించారు, కల్వకుర్తిలో 42 దరఖాస్తులు, తర్నికల్ గ్రామంలో 87 దరఖాస్తులు రైతుల నుండి స్వీకరించినట్లు తహసిల్దార్ ఇబ్రహీం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఇబ్రహీం, డీటీలు అనిత, రాఘవేందర్, ఆర్ఐలు రవూఫ్, రోహిత్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నవీన్, శేఖర్, విష్ణు, లక్ష్మయ్య, జగదీశ్, జహంగీర్ తదితరులు ఉన్నారు.

# ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని బస్టాండ్ దగ్గర లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ సిక్త పట్నాయక్ శుక్రవారం అదనపు కలెక్టర్ లోకల్ బాడీ, రెవెన్యూ ఇంచార్జ్ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ తో కలిసి పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఆర్. డి.ఓ. రాంచందర్ సిబ్బంది మరియు రాజకీయ పార్టీ ప్రతి నిధులు సుదర్శన్ రెడ్డి, మనివర్ధన్, వెంకట్రాంరెడ్డి, వెంకటయ్య, మొహమ్మద్ అబ్దుల్ ఉన్నారు.